ఈనాడు 4/10/15



యువతరంగ్ ఉత్సవాల్లో ప్రతిభ కనబరచిన వి.ఎస్.ఎం విద్యార్థులు

# యువతరంగ్ ఉత్సవాల్లో విద్యార్థుల ప్రతిభ

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రాజమండ్రి ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించిన యువతరంగ్ క్రీడోత్సవాల్లో వి.ఎస్.ఎం కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు 7 అంశాల్లో ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపల్ డా.ఎస్.రామాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం కళాశాలలో విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ విద్యార్థులు షటిల్ బ్యాడ్మింటన్ , చెస్ పోటీల్లో ప్రధమస్థానం సాధించారన్నారు. షటిల్ బ్యాడ్మింటన్‌లో కె.లక్ష్మివందన, సిహెచ్.రమాదేవి, వి.దివ్య, జి.మౌనికగౌతమి, భవానీలు చెస్ పోటీల్లో సిహెచ్.సునీత, కె.కావ్య, ఎ.హేమదేవి, మౌనిక, దుర్గా పార్వతిలు ప్రతిభ చూపారన్నారు. అలాగే లాంగ్‌జంప్ విభాగంలో కె.వి.వి.దుర్గా ప్రసాద్ ద్వితీయ స్ధానం, పరుగు పందెంలో కె.దుర్గా ప్రసాద్ ప్రతిభ చాటారన్నారు. అలాగే ఆర్.విజయ్‌కుమార్ డిస్కస్‌త్రోలో ప్రథమ, షాట్‌పుట్‌లో ద్వితీయస్థానం దక్కించుకున్నారని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచేలా శిక్షణ ఇచ్చిన షేక్ లహరున్నీసా బేగం, గెలుపొందిన విజేతలను కళాశాల కార్యదర్శి ఎం.వి.వి.సుబ్బారావు, ప్రిన్సిపల్ రామాంజనేయులు అభినదించారు.